విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 03, జూన్ 2025

మురుగు నీటితో తప్పని ఇక్కట్లు

ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో చింతలాయిపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై మురుగునీరు పొంగి ప్రవహిస్తున్నది. దీంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ గ్రామాలు, పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యము వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రభుత్వం రెండు వరుసల సిమెంట్ రహదారిని నిర్మించినప్పటికీ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో మురుగునీరు రోడ్డుపై పొంగి ప్రవహిస్తున్నది.నిత్యం మురుగునీరు రహదారిపైనే ప్రవహిస్తుండడంతో పాచ ఏర్పడి ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి జారిపడుతూ ప్రమాదాలకు గురైతున్నారు.ఎగువ రోడ్డు కావడంతో ఇక్కట్లు తప్పడం లేదు. కొన్నిచోట్ల మురుగునీరు నిలిచిపోవడంతో దోమల నివాసాల కేంద్రంగా కూడా మారింది.

రహదారికి ఇరువైపులా ఉన్న నివాసదారులు మురికి నీటి కంపుతో మరోవైపు ఇబ్బంది పడుతున్నారు. అటువైపే మద్యం షాపు ఉన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారికి ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారిని కాపాడండి

వెంకటాపురం గ్రామ ప్రజలు

విశాలాంధ్ర - బనగానపల్లె : మహా సిమెంట్ ఫ్యాక్టరీ నుండి రహదారిని అధికారులు రక్షించాలని వెంకటాపురం గ్రామ ప్రజలు కోరారు. సోమవారం నాడు మండలంలోని వెంకటాపురం గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాల నుంచి వెంకటాపురం నుండి నందవరం గ్రామానికి వెళ్లేందుకు రహదారి ఉందని నేడు యనకండ్ల గ్రామం లోని మహా సిమెంట్ వారు యధేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డును తవ్వేస్తున్నారని నిరసన తెలిపారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

ఫిర్యాదులపై స్పందన కరువు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఉపాధ్యాయుల బదిలీల (గ్రీవెన్స్) ఫిర్యాదులపై విద్యా శాఖ స్పందించడం లేదని ఎస్టీయూ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మౌలాలి ఆరోపించారు. ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ ఆన్లైన్ బదిలీల విధానంలో ఉపాధ్యాయుల సమస్యలను సరి చేయడానికి ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ విభాగంలో ఉపాధ్యాయులు తమ సమస్యలను విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లగా ఎలాంటి పరిష్కారం చూపించకుండానే పరిష్కారం చేసినట్లుగా సమాచారాన్ని పొందుపరచడం ఎంతవరకు సబబని నిలదీశారు. ఉపాధ్యాయుల బదిలీల సీనియార్టీ లిస్టు అంతా తప్పుల తడకగా ఉందని, సరిచేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఏమాత్రం స్పందించడం లేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా, సీనియారిటీ లోపాలను సరిచేయకుండా అధికారులు నిర్లక్ష వైఖరితో వ్యవహరిస్తున్నారని, ఉపాధ్యాయ బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా సహాధ్యక్షులు నరసింహారావు, కార్యాలయ ఇంచార్జ్ ఎల్ సుబ్బయ్య, శ్రీనివాసరావు, ప్రభాకర్, సుబ్బయ్య, వెంకటేశ్వరరావు, వేణుగోపాల్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాయితీతో పశువుల దాన పంపిణీ

విశాలాంధ్ర - డోన్ రూరల్ : పశువులకు 50శాతం రాయితీపై దానను అందిస్తున్నట్లు పశువైద్య అధికారి డాక్టర్ నాగరాజు సోమవారం తెలిపారు. 50కేజీల దాణా మొత్తం ఖరీదు రూ.1110 ఉండగా రూ.555 కే రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. డోన్ పశువైద్యశాలకు 60, యు.కొత్తపల్లి గ్రామానికి 60 సంచులు, కొచెర్వు గ్రామానికి 50 సంచులు, చనుగొండ్ల పశువైద్యంశాలకు 50సంచుల దాన వచ్చినట్లు నాగరాజు తెలిపారు. ఈ దాన వాడకం వల్ల పశువులలో పాల ఉత్పత్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, నవ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదాయ మార్గాలను పెంచుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బాలరాజు,శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలపాడు, కేపీ తాండా, పెద్దవంగలి గ్రామాలలో ఏఓ రంగనేతాజీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన్ కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ కృషి సంకల్ప అభిమాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంచడం, ఖర్చు తగ్గించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఎరువులు, పురుగుమందులు ఏసమయంలో వాడితే మంచి దిగుబడులు వస్తాయనే విషయాలను రైతులు గమనించాలన్నారు. రైతులు మట్టి పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన సూచించారు. రైతులు నేలను సారవంతం చేసుకొని, విత్తనాల శుద్ధితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు వస్తాయన్నారు. డ్రోన్ల వినియోగంతో ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం ఉపసంచాలకులు చెన్నయ్య,ఏఓ ప్రభావతమ్మ, మండల పశువైద్యాధికారి సాయిబాబా,ఆత్మ సిబ్బంది హరి,ప్రకృతి వ్యవసాయ ఇన్‌చార్జ్ నాగేశ్వర రెడ్డి,వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ, మండల విద్యాధికారి1 స్వరూప, మండల విద్యాధికారి 2 శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం పథకం కుక్ కం హెల్పర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం డొక్కా సీతమ్మ పథకానికి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వంట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు ప్రతాప్, లక్ష్మణామూర్తి, ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం,సీఆర్పీలు శివప్రసాద్, సుబ్బలక్ష్మి, నాగ చంద్రుడు, సుధాకర్ రావు, రామాంజనమ్మ, వహీదా తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజలు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆళ్ళగడ్డ సబ్ యూనిట్ మలేరియా అధికారి శివచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని డి.వనిపెంట చెంచుగూడెంలో దోమల నివారణకై మొదటి విడత ఏసిఎం 5శాతం (అల్ఫా సైపర్ మిత్రిన్) మందును పిచికారి చేయించారు. అనంతరం దోమల వల్ల వచ్చే మలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్,చికెన్ గున్యా, ఫైలేరియా తదితర వ్యాధులపై చెంచులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, హెల్త్ అసిస్టెంట్లు మనోహర్,రాముడు,ఏఎన్ఎం సంధ్య,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

4న వెన్నుపోటు దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 4న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా పరిశీలకురాలు కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు పిలుపునిచ్చారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల నాలుగవ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, మాజీ మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష నంద్యాల జిల్లా ప్రజలకు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నంద్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కార్యాలయంలో వెన్నుపోటు దినోత్సవ వాల్ పోస్టర్‌ను వీరు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చే యక ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎమ్మె ల్సీ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ ఉదయానంద రెసిడెన్సి నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీగా తరలి వెళ్ళి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ప్రజల సమస్యలను, వినతులను జిల్లా కలెక్టర్‌కు తెలియజేయడం జరుగుతుందన్నారు. వైసీపీ నాయ కులు ప్రహ్లాద రెడ్డి, పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, సోమశేఖర్ రెడ్డి, అనీల్ అమృత రాజ్, టీవీ రమణ, స్టేట్ విమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ డా.శశికళ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మలేరియా మాసోత్సావాలను విజయవంతం చేయండి

క్షయ నిర్మూలనపై అవగాహన కల్పించండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వరకు నిర్వహించే మలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-డోన్ : ఇల్లు లేని అర్హులైన పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేంతవరకు సీపీఐ ఉద్యమిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కె.రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమవుతున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డోన్ పట్టణంలో పేద ప్రజలకు పట్టాలు ఇచ్చిన ప్రదేశంలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలంగా స్థానిక నాయకులు అధికారులు ఎంపిక చేయడం పేద ప్రజల పట్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. దాదాపుగా 20 సంవత్సరాల కాలంలో నాలుగు ప్రభుత్వాలు మారిన రుద్రాక్ష గుట్టలో లక్షలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన పేద ప్రజలకు దుర్మార్గంగా అన్యాయం చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం నియోజకవర్గ నలుమూలల ప్రజలకు అందుబాటులో ఉండేలా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం రుద్రాక్ష గుట్ట స్థలాన్ని తీసుకొని పేద ప్రజలకి ప్రత్యామ్నాయంగా మరో స్థలాన్ని కేటాయిస్తానని మోసం చేశారని అన్నారు. కేంద్రీయ విద్యాలయం నిర్మించాలనుకుంటే పేద ప్రజలకు ఇచ్చిన స్థలాలు కాకుండా అధికార ప్రతిపక్ష రాజకీయ నాయకులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు చాలా ఎకరాలు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకుని విద్యాలయాలు, వైద్యశాలను, దేవాలయాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పాలకుల నిర్లక్ష్యానికి పేద ప్రజలు ఏళ్లకు ఏళ్ళు బలవుతూనే ఉన్నారని బలహీనుల పైన బలవంతులు అధికారం చెల్లాయిస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం వినతిపత్రం తహసీల్దార్‌కు అందజేశారు. సీపీఐ డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ, మండల సహాయ కార్యదర్శులు ఎన్.కె రామ మోహన్, ఎస్ హుస్సేన్ పీరా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్, చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, ఏఐటీయూసీ డోన్ అధ్యక్ష, కార్యదర్శులు అన్వర్, అబ్బాస్ ఏఐవైఎఫ్ డోన్ పట్టణ అధ్యక్షుడు రజాక్,ఏఐఎస్ఎఫ్ డోన్ మండల కార్యదర్శి మనోజ్, ఏపీ మహిళా సమాఖ్య మండల పట్టణ అధ్యక్షులు లక్ష్మీదేవి, మాధవి, ఏపీ రైతు సంఘం కార్యదర్శి సుధాకర్, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలెక్కడ..?

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేంత వరకు, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించేంత వరకు సీపీఐ ప్రజల తరుపున పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామ్ మూర్తి, సీపీఐ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజితలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి లబ్ధిదారులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీతో వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులుకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వినోద్ మార్,ఖలల్, భాను, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : టిడిపి పార్టీ అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని దాదాపు అధికారంలోకి వచ్చి ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం అయినప్పటికీ ఇప్పటివరకు పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ సహాయ కార్యదర్శులు పిక్కిలి వెంకటేష్, నాగన్న అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం నుండి ఇంటి స్థలాలను మంజూరు చేయాలి అనే నినాదాలతో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ భారతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పక్షి నెమలి అప్పగింత

విశాలాంధ్ర -మిడుతూరు : స్థానిక బోయపేటలోకి సోమవారం ఉదయం జాతీయ పక్షి నెమలి జనవాసంలోకి వచ్చింది. ఈ విషయం గమనించిన పరమేష్ అనే యువకుడు నెమలిని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు రోల్లపాడు అటవీ శాఖ సిబ్బందికి సమాచారం చేరవేసి నెమలిని అప్పగించినట్లు తెలిపారు.

ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పోస్ట్ ఆఫీస్ నందు లభించే ఆన్లైన్ సేవలను ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రామనాద్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎవరికైతే ఆన్లైన్ ఖాతా సైలెంట్ అయివున్న, లేకపోయినా కేవలం రెండు వందల రూపాయలకే మీ గ్రామంలో వున్న పోస్టుమాస్టర్‌ని స్వంత మొబైల్, ఆధార్‌తో కలసినట్లైతే కేవలం 5నిమిషాల్లో అకౌంట్ ఓపెన్ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ ఖాతా వున్నా ఎన్‌పీసీఐ లింక్ లేని వారు వెళ్ళి సులభంగా లింక్ చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి కూలీలకు వారి ఖాతాలకోసం పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించ వలసిందిగా ఆయన కోరారు.

ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలిచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

5న మెగా జాబ్ మేళ

విశాలాంధ్ర - బనగానపల్లె : 5 తేదీన కెజిఆర్ డిగ్రీ కళాశాల నందు జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి సోమవారం పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాకు 15 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నాయని పదవ తరగతి, ఐటిఐ, డిప్లమా, ఇంటర్, డిగ్రీ బీటెక్, ఎం ఫార్మసీ, పీజీ పూర్తయిన విద్యార్థులు మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో
న్యూక్లియస్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూక్లియస్ కళాశాల నుండి ఓసీ క్యాటగిరిలో అనీషా తబసుమ్ 10280 ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో లికిత్ 1145 ర్యాంకు, ప్రదీప్ 2949 (ప్రిపరేటరీ ర్యాంక్), కే.సతీష్ 4610 (ప్రిపరేటరీ ర్యాంక్), అమూల్య 5486 (ప్రిపరేటరీ ర్యాంక్), ఐఐటీ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలోనూ న్యూక్లియస్ కళాశాల నుంచి పలువురు నీట్ లో సీట్లు సాధించే అవకాశం ఉందని, అలాగే రాబోయే నీట్ ఫలితాలలోనూ 'కీ ' పరిశీలించిన తర్వాత న్యూక్లియస్ కళాశాల నుంచి 5 మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉందని తెలిపారు.

ఘనంగా సబ్ ట్రెజరీ ఆఫీసర్‌కి సత్కారం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : అప్సా స్టేట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా రఘునందన్ సబ్ ట్రెజరీ ఆఫీసర్‌ను పెన్సనర్స్ ఘనంగా సోమవారం సత్కరించారు. రఘు నందన్ మాట్లాడుతూ పదవి విరమణ చేసిన వారితో పాటు ప్రతి ఒక్క ఉద్యోగికి వృత్తి పరంగా న్యాయం చేస్తామన్నారు.పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు గాలయ్య, గోపాల్, నరసింహులు, రామచంద్రుడు, రామకృష్ణ రెడ్డి, సుబ్బారాయుడు, ట్రెజరీ సిబ్బంది ప్రేమ్ కుమార్, నాయక్,భాస్కర్, జగదీష్ పాల్గొన్నారు.

నాగలూటి గ్రామంలో కార్డెన్ సర్చ్

విశాలాంధ్ర - మిడుతూరు : శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలిగి జీవనం సాగించడంతోపాటు పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కార్డెన్ సర్చ్ లో భాగంగా గ్రామంలో నేర చరిత్ర కలిగిన వారు, అనుమానిత ఇండ్లు, రౌడీ షీటర్ ఇండ్లలో సోదాలు నిర్వహించి 18క్వార్టర్స్ బాటిల్స్, సరైన ధ్రువపత్రాలు లేని 16 మోటార్ సైకిల్స్, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. మిడుతూరు, బ్రాహ్మణ కొట్కూరు ఎస్ఐలు ఓబులేసు, తిరుపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాళ్ల ట్రాక్టర్ బోల్తా.. యువకుడు మృతి

విశాలాంధ్ర- బనగానపల్లె : మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో సోమవారం రాళ్ల ట్రాక్టర్ బోల్తా పడడంతో బేతంచర్ల మండలం బుగ్గనపల్లి గ్రామానికి చెందిన చాకలి నాగేష్ (28)మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసో త్సవాల సందర్భంగా మలేరియాపై అవగాహనకు సంబం ధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియాతో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీపీఓ, మునిసిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. వర్షా కాలం మొదలవుతు న్నందున పారిశుద్ధ్యం, నీటి ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాల న్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్‌లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డీఎంహెచ్ఓ డా.శాంతికళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగర సమగ్రా అభివృద్ధికి రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని 17వ వార్డులోని మాంటేశ్వరి స్కూల్ నుంచి హార్ట్ అండ్ బ్రెయిన్ సర్కిల్ వరకు ప్రదర్శనగా వెళ్లి అనంతరం మహాసభలు నిర్వహించారు. పూల సుబ్బయ్య నగర్, ఎన్‌జీ నగర్, గిరి ప్రసాద్ నగర్ శాఖల మహాసభలకు సి.కుమార్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్.లెనిన్ బాబు, సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు మాట్లాడుతూ ఐజిల్లాలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. నగర సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అండర్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని, నగరంలో ఉన్న ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను అభివృద్ధి చేసి పేద రోగులకు అన్ని రకాల సేవలను అందించేటట్టు చూడాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని నగర శివారు ప్రాంతాల కాలనీలకు ప్రతిరోజు నీరు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్, జి.చంద్రశేఖర్, డి.శ్రీనివాస రావు, నగర కార్యవర్గ సభ్యులు అన్వర్ బాష వి.నాగరాజు, శాఖ కార్యదర్శులు బాబయ్య, నీలకంఠప్ప, కృష్ణ, మహేష్, నాగమణి, హైమావతి, వెంకటేష్, లక్ష్మీదేవి, బీసమ్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: పూల సుబ్బయ్య నగర్‌శాఖ కార్యదర్శిగా సి.కుమార్, ఎంజినగర్‌శాఖ కార్యదర్శిగా జి.మహేష్, గిరి ప్రసాద్ నగర్‌శాఖ కార్యదర్శిగా కె.నీలకంఠప్ప, ప్రతిశాఖ నుంచి ఏడుగురిని కమిటీ మెంబర్స్‌గా ఎన్నుకోవడం జరిగింది.

వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎద్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.సోమన్న మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులకు తాగునీటి సదుపాయం, గదుల్లో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, పుస్తకాలు, బట్టలు, సకాలంలో అందించాలన్నారు. జిల్లావ్యాప్తంగా హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్.అభి, నగర నాయకులు కృష్ణ, కుష్వంత్, మను, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పర్యావరణం పై ప్లాస్టిక్ కాలుష్య ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలన్నారు. పర్యావరణానికి హాని చేకూర్చే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించడం జరిగిందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం కొత్త థీమ్‌తో జరుపుకుంటారని, ఈసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 థీమ్ ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అన్నారు. ఇందుకనుగుణంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్రు-హొళగుంద: మండలంలోని ముద్దట మాగిలో సోమవారం ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్, డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్ ఎంకప్ప, ఎల్లెల్సీ నీటి సహకార సంఘం సభ్యులు మైలారప్ప, విద్యా కమిటీ చైర్మన్ దేవేంద్ర, టీడీపీ నాయకులు చాగప్ప, గర్జప్ప, మండల ఇంజనీర్ అధికారి యమునప్ప పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామ పెద్ద రమేష్ పనులను ప్రారంభించారు.

సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి. వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తే పంట అధిక దిగుబడి వస్తుందని పత్తికొండ వ్యవసాయ ఏడీఏ మోహన్ విజయ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమక తాడు గ్రామ రైతు భరోసా కేంద్రంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంట సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి అప్పుడు అధిక దిగుబడి వస్తుందన్నారు. వేసిన పంటని వేయకుండగా పంట మార్పిడి చేయాలన్నారు. పంట సాగులో అనువైన సమయంలో ఎరువులు వేసుకోవాలన్నారు. డీఆర్సీ నాగసరోజమ్మ, వికసిత కృషి సంకల్ప శాస్త్ర వేత్తలు డాక్టర్ మౌనిక, డాక్టర్ నిరంజన్ రెడ్డి, క్రిష్ణగిరి వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మూర్తి, యశ్వంత్, భార్గవి మహేంద్ర పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో సీట్ల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర -హొళగుంద: మండల కేంద్రం నందు స్థానిక కస్తూర్బా విద్యాలయం నందు విద్యార్థుల సీట్ల సంఖ్య పెంచాలని మాల మహానాడు నాయకులు, పెద్దహ్యాట వీరభద్ర కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదవక ఐదో తరగతికి అంకితం అవుతున్నారు, పాఠశాల సీట్లు పెంచి పేద విద్యార్థులకు విద్యను అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఉపేంద్ర, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

విశాలాంధ్ర - ఓర్వకల్లు : తండ్రి మందలించాడని మనస్థాపం చెంది కొడుకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని లొద్దిపల్లి గ్రామంలో ఈ నెల ఒకటో తేదీన ఆదివారం లొద్దిపల్లె గ్రామానికి చెందిన కురువ రామకృష్ణ (16) తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్నాడు. ఫుట్‌బాల్ ఆటలో ఓడిపోయాను అనే బాధలో మొబైల్ ఫోన్‌కు బానిసయ్యాడు. దీంతో తండ్రి మందలించినందుకు మనస్థాపం చెంది గడ్డి మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ కోలుకోలేక కోల్కోలేక మరణించాడని, మృతుడి తండ్రి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

భార్యపై దాడి చేసిన భర్త అరెస్టు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని కంబదహాల్ గ్రామానికి చెందిన జయంతిపై గత నెల 30న వేటకొడవలితో దాడి చేసిన ఆమె భర్త వేమారెడ్డిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితుడు వేమారెడ్డి హెచ్.మురవణి నాలుగో మైలు వద్ద తిరుగుతూ ఉండగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-గూడూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని గూడూరు మున్సిపల్ చైర్మన్ జులుపాలు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పీఎస్ అస్లాం అన్నారు. సోమవారం అస్లాం కాంప్లెక్స్‌లో వైసీపీ నేతలు సమావేశమై ఈ నెల 4న చేపట్టే వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిఎస్ అస్లాం మాట్లాడుతూ కుటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు అసంతృప్తితో ఉన్నారని గుర్తు చేశారు. వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు ఈ నెల 4న గూడూరు పట్టణంలో చేపట్టే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుదాక ప్రజల పక్షాన నిరసన గళం విప్పుతూ పోరాటాలు చేస్తామని వైసీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వైస్ చైర్మన్ లక్ష్మన్న, నాలాపురం నరసింహారెడ్డి, చనుగొండ్ల మహేష్ రెడ్డి, దౌల, మండల కన్వీనర్ రామాంజనేయులు, రామచంద్ర మాధవ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటాలే

సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి ఇళ్ల స్థలాలులేని నిరుపేదలతో కలిసి నాలుగు స్తంభాల మండవం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి కావడం జరిగిందని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది జూన్ మాసంలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తక్షణమే రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తొలకరి జల్లులు కురిసి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావస్తుందని, రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలలో రూ.20 వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎంఏ రమేష్‌కు అందజేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోసీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, సురేంద్ర కుమార్, తిమ్మయ్య, కృష్ణయ్య, కారుమంచి, పెద్ద ఈరన్న, శాఖా కార్యదర్శులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కల్లూరు..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎన్నికల ముందు చంద్ర బాబు నాయుడు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని, ఇప్పటికే పూర్తి అయిన టిడ్కో ఇళ్లను పేదలకు ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ కోరారు. సోమవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూలు రూరల్ తహశీల్దార్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నా నిర్వ హించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షత వహిం చారు. ఆవుల శేఖర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలి వ్వడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా, నివాసయోగ్యంకానీ ప్రాంతాల్లో కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని, ఆనాడే సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ఖాతారు చేయ లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు నగరంలో పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వ భూములు వేలాది ఎకరాలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు మీనమేశాలు లెక్కబెడుతున్నారన్నారు. పేద వాడు సెంటు ఆక్రమించి ఇల్లు కట్టుకుంటే వారిని ఆ స్థలాల నుండి వెళ్లగొడు తున్నారని, కర్నూలు నగరంలో వందలాది ఎకరాల భూములు రియల్ ఎస్టేట్ వారి చేతుల్లోకి పోతున్నా రెవెన్యూ అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, మహేష్, కుమార్‌లు మాట్లాడారు. అశోకు, కృష్ణ, షారుక్, ఆదిలక్ష్మి, కుమార్ రాజా, జగన్, రాము పాల్గొన్నారు. అనంతరం కర్నూలు రూరల్ తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు.

మంత్రాలయం..

పెద్ద కడబూరు..

వెల్దుర్తి..

క్రిష్ణగిరి..

తుగ్గలి..

నందవరం..

కర్నూలు..

ఆదోని..

కౌతాళం..

కోడుమూరు..

ఎమ్మిగనూరు..

ఆస్పరి..

దేవనకొండ..

ఆలూరు..

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలకు సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

చనుగొండ్ల వాల్మీకి నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గూదూరు: మండలంలోని చనుగొండ్ల గ్రామ శ్రీ వాల్మీకి నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వాల్మీకి దేవాల యంలో వాల్మీకి పెద్దలు నూతన కమిటీని ఏర్పాటు చేసారు. వాల్మీకి సంఘం అధ్యక్షులుగా సీతమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఆర్ఎంపీ డాక్టర్ వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఆటో రంగనాయుడు, కోశాధికారిగా డ్రైవర్ రామకృష్ణ, సహాయ కార్యదర్శి పెద్ద రంగన్న, ఆర్గనైజర్ నాగరాజును ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులకు గ్రామ వాల్మీకి పెద్దలు శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు. గౌరవ అధ్యక్షులు గుడిసె పెద్ద రంగయ్య, బోయ రంగడు, సలహాదారులు, శివయ్య, చిన్న శివ రాముడు, కోల్కారి హనుమంతు, గ్రామ పెద్దలు సూర్యనారాయణ, రామచంద్ర, రాజులు గారి సోమేష్, లింగన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దళితుల భూ కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మండలంలో దళితుల భూములకు రక్షణ లేకుండా పోయిందని డీహెచ్‌పీఎస్ సమితి జిల్లా నాయకులు ముద్దు రంగన్న, కృష్ణమూర్తిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోనే కైరుప్పల గ్రామంలోనే దళిత మహిళా రైతులు దళితుల భూములకు రక్షణ కల్పించాలని, దళితులు సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, టీడీపీ భూ కబ్జాదారుల నుండి మా సాగు భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి, ఆదోని పత్తికొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కైరుప్పల గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 578/ఏలో 23 ఎకరాలు ప్రభుత్వ భూమిని కైరుప్పల గ్రామానికి చెందిన దళిత మహిళ రైతు కుటుంబాలు గత 20 సంవత్సరాలకు పైగా సాగు చేస్తున్నారని, వీరికి ఎలాంటి భూములు లేవని ఆ భూములపై ఆధారపడి దళిత నిరుపేద కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గత కొన్నేళ్ల కిందట అదే భూమిలో నర్సరీ ద్వారా ప్రభుత్వం వారు మంజూరు చేసిన మామిడి, సపోటా, నారింజ, నిమ్మ తదితర పళ్ళు మొక్కలను నాటు కోవడం కూడా జరిగిందన్నారు. భూమి సాగుదారు రైతులపై బిల్లేకల్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేష్, అతని కుటుంబీకులు దౌర్జన్యం చేస్తూ భూములు ఖాళీ చేసి వెళ్లిపోవాలని సేద్యం చేయకుండా అడ్డుపడుతున్నాడని, ఆస్పరికి చెందిన రాజ గోపాల్ నుండి 23 ఎకరాలు కొనుగోలు చేశానని, అక్రమంగా దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే టీడీపీ నాయకులు వెంకటేష్ అతి కుటుంబంకులు, బోగస్ పాస్ పుస్తకాలు సృష్టించుకున్న రాజగోపాల్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు రాఘవేంద్రమ్మ, లక్ష్మి, మల్లిక, లక్ష్మి, వీరేశమ్మ, గాయత్రి, రంగమ్మ, సమ్మక్క, శారద, శ్రీదేవి, కైరుప్పల సర్పంచ్ బీటెక్ బద్రి, డీహెచ్‌పీఎస్ దళిత సంఘం నాయకులు రంగన్న, నాగరాజు, సుంకన్న, వీరేశు, రమేష్, రంగప్ప, లక్ష్మన్న పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

విశాలాంధ్ర-నందవరం: చిన్న కోతిలి దగ్గర అక్రమంగా వేసిన పైప్‌లైన్‌ను వెంటనే మూయిం చాలని వైసీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి గద్దం నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం విశాలాంధ్ర దిన పత్రికలో వచ్చిన ఎమ్మెల్యే మేము ఎలా చెప్తే ఆలా కథనంపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ నాగల దిన్నె ఐడియస్ స్కీముకు చిన్న కొత్తిలి దగ్గర కొంతమంది నాగలదిన్నె స్కీం పైపును పగలగొట్టి, 5 ఇంచుల పైప్ లైన్ వేసుకొని 30 ఎకరాలకు నీరు వచ్చే టట్లు చేసుకొని, డబ్బులు వసూలు చేసుకోవడం నీచాతి నీచ మన్నారు. ఎమ్మెల్యే తాము ఎంత చెప్పితే అంతా అని చెప్పిన టీడీపీ నాయ కులు ఎమ్మెల్యేని అడిగి వెయ్యి, 1500 ఎకరాలకు కొత్త స్కీం తెచ్చుకోండి కోరారు. నాగలదిన్ని రైతుల కడుపు కొట్టి నీరు వాడుకోవడం ఎంతవరకు సముచితమని, స్కీమ్ సంఘం, ఐడీఎస్ అధికారులు వెంటనే స్పందించి ఆ పైపులైను నీరు పారకుండా చేసి, డబ్బులు వసూలు చేసిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నాగలదిన్నె ఐడియస్, రైతులు స్పందించకపోతే ఎల్ఎల్సి కాల్వకు పట్టిన గతే పడుతుందని, రైతులు స్పందించి మేల్కోండని కోరారు.

మేనేజర్ కోర్సుల ప్రవేశం కోసం దరఖాస్తు

విశాలాంధ్ర - కర్నూలు ఎద్యుకేషన్: డిగ్రీకోర్సులను సింగిల్ మేజర్ కోర్సుల నుండి డ్యూయల్ మేజర్ కోర్సులుగా మార్పు చేయడంవల్ల విద్యార్థులకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు అభిప్రాయపడ్డారు. డ్యూయల్ మేజర్ కోర్సులకు సంబంధించి వర్సిటీకి అనుబంధంగా ఉన్న డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సోమవారం వీసీ కాన్ఫరెన్సుహాలులో జరిగిన సమావేశంలో ఆయన వివరించారు. డ్యాయల్ మేజర్ సబ్జెక్టులుగా కాలేజీలు అందించే కోర్సులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వారి వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు, సీడీసీ డీన్ ఆచార్య వి.వి.సుందరానంద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 03, జూన్ 2025

మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా మలేరియాపై అవగాహనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాల నిర్వహణ సందర్భంగా మలేరియాతో పాటు దోమల ద్వారా సంక్రమించే ఇతర వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాపించకుండా అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీపీఓ, మునిసిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. వర్షా కాలం మొదలవుతు న్నందున పారిశుధ్యం, నీటి ట్యాంక్‌ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను చేపట్టాల న్నారు. డోర్ టు డోర్ సర్వే చేస్తున్న సమయంలో ఎక్కడైనా మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే ఫోటోలను తీసి వెక్టార్ హైజిన్ యాప్‌లో అప్లోడ్ చేయాలని, వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డీఎం హెచ్ఓ డా.శాంతికళ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగర సమగ్రా అభివృద్ధికి రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని 17వ వార్డులోని మాంటేశ్వరి స్కూల్ నుంచి హార్ట్ అండ్ బ్రెయిన్ సర్కిల్ వరకు ప్రదర్శనగా వెళ్లి అనంతరం మహాసభలు నిర్వహించారు. పూల సుబ్బయ్య నగర్, ఎన్‌జీ నగర్, గిరి ప్రసాద్ నగర్ శాఖల మహాసభలకు సి.కుమార్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్.లెనిన్ బాబు, సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు మాట్లాడుతూ ఆజిల్లాలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. నగర సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. అండర్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని, నగరంలో ఉన్న ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను అభివృద్ధి చేసి పేద రోగులకు అన్ని రకాల సేవలను అందించేటట్టు చూడాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని నగర శివారు ప్రాంతాల కాలనీలకు ప్రతి రోజు నీరు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్, జి.చంద్రశేఖర్, డి.శ్రీనివాస రావు, నగర కార్యవర్గ సభ్యులు అన్వర్ బాష వి.నాగరాజు, శాఖ కార్యదర్శులు బాబయ్య, నీలకంఠప్ప, కృష్ణ, మహేష్, నాగమణి, హైమావతి, వెంకటేష్, లక్ష్మీదేవి, బీసమ్మ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: పూల సుబ్బయ్య నగర్‌శాఖ కార్యదర్శిగా సి.కుమార్, ఎంజినగర్‌శాఖ కార్యదర్శిగా జి.మహేష్, గిరి ప్రసాద్ నగర్‌శాఖ కార్యదర్శిగా కె.నీలకంఠప్ప, ప్రతిశాఖ నుంచి ఏడుగురిని కమిటీ మెంబర్స్‌గా ఎన్నుకోవడం జరిగింది.

అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: డా.బీఆర్ అంబేడ్కర్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షల్లో అద్భుతమైన విజయాన్ని సాధించారు. 46 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు హాజరయ్యారు 31 మంది విద్యార్థులు ఐఐటీ కౌన్సిలింగ్ కు అర్హత పొందారు 11 మంది విద్యార్థులు టాప్ ఐఐటి లలో ప్రవేశం పొందే అఖిల భారతీయ ర్యాంకులు పొందారు. మిగతా అర్హులైన విద్యార్థులు ఎన్ఐటీఎస్ ఐఐఎస్‌సీఆర్ఎస్ ఐఐఎస్‌టీ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో చేరే అవకాశం కలిగి ఉన్నారు. డా.ఐ.శ్రీదేవి, విజయవంతమైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, డైరెక్టర్ డా.బి.ఉమామహేశ్వప్ప విద్యార్థుల శ్రమకు మారుపేరైన ఉపాధ్యాయ బృందాన్ని హృదయపూర్వకంగా అభినందిం చారు. ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు సమానంగా ప్రతిభ కనబర్చగలరని నిరూపించాయి.

వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - హొళగుంద: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పాలనకు నిరసిస్తూ రాష్ట్ర వైసీపీ ఇచ్చిన పిలుపుమేరకు నాలుగో తేదీన జరిగే వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని మండల వైసీపీ కన్వీనర్ షఫీ ఉల్లా కోరారు. బస్టాండ్‌లో సోమవారం వెన్నుపోటు దిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. వెన్నుపోటు నిరసన దిన కార్యక్రమానికి విజయవంతం చేయడానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి, వైసీపీ నాయకులు ఇమ్రాన్, అనుమప్ప, చాకలి లక్ష్మన్న, కోకిల తోట శేషప్ప, మరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని రాంపల్లె గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో సీతా, రామ, లక్ష్మణ, హనుమత్, ధ్వజశిఖర ప్రతిష్ఠా మహోత్సవం దాత కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆళ్ళగడ్డ టిడిపి నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సర్పంచ్ కాటసాని లక్ష్మీదేవి, టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, శివారెడ్డి,లక్ష్మిరెడ్డి, బ్రహ్మం, సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

వెన్నుపోటు విముక్తి దినోత్సవంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఈ నెల 4న జరుపబోయే వెన్నుపోటు దినోత్సవాన్ని రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర విముక్తి దినోత్సవంగా జరుపుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను అమరావతి బ్యాటరీస్, జాకీ పరిశ్రమను రాష్ట్రం నుండి తరిమేసి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, డ్రగ్ కు అలవాటు చేసి నాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కాదా అన్నారు. జీవో నెంబర్ 117 తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రభుత్వ బడుల్లో చదివే ఐదు లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వ బడుల నుండి గెంటివేయడం విద్యార్థులకు వెన్నుపోటు పొడవడం కాదా అంటూ నిలదీశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ మురళి,కపటి బూత్ కన్వీనర్ మహాదేవ, మాజీ ఎంపీటీసీ తిమ్మారెడ్డి, రాఘవరెడ్డి, బాబురావు, విజయ్,భరత్ కుమార్, ముని, హనుమంతు, అబ్దుల్, ఆంజనేయులు, సీతారాం, ఈరన్న ,అశోక్, ఖాశీం పాల్గొన్నారు.

డీఎస్సీ మోడల్ పేపర్ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో డీఎస్సీ మోడల్ టెస్ట్ కర్నూలు పట్టణం టౌన్ మోడల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో డీఎస్సీ అభ్యర్థులు హాజరయ్యారు. ప్రముఖ సైకాలజీ నిపుణుడు ప్రసాద్ తన మోటివేషనల్ స్పీచ్‌తో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు. పీఆర్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.కరుణానిధి మూర్తి మాట్లాడుతూ ఈ మోడల్ టెస్ట్ మీలో భయాన్ని పోగొడుతుందని, విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా డీఎస్సీ నమూనా పరీక్షను నిర్వహిస్తున్నామని, ఇది డీఎస్సీ అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రవి ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్లు బాబురావు, సుదర్శన్, మల్లయ్య, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లయ్య, శ్రీనివాసులు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, యాగంటిపల్లె ఉప ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, రమేష్ భక్తులు పాల్గొన్నారు.

నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల విశ్వాసం కోల్పో యిన కూటమి పాలనకు వ్యతి రేకంగా ఈనెల 4వ తేదీన నిర్వహించిన వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని నందికొ ట్కూరు నియోజవర్గ వైసీపీ ఇన్చార్జి డాక్టర్ ధారా సుధీర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని బన్నూరు గ్రామంలో జూపాడు బంగ్లా మండలం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దార సుధీర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌తో పాటు వివిధ పథకాలు అందిస్తామని గొప్పలు చెప్పారని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అమలు కు సాధ్యం కానీ హామీలను ప్రకటించి ప్రజలను దగా చేశారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సూపర్ సిక్స్ పథకాలలో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. వీటిపై ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకే కూటమి ప్రభుత్వ మోసాలపై పోరాటాలకు సిద్ధమైనట్లు ఆయన చెప్పారు. 4వ తేదీన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి, లింగాపురం గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుమలేష్ రెడ్డి, వైసీపీ మండలాధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి, జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, తరుణ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, నక్క మల్లయ్య, లక్ష్మణ్ గౌడ్, నరేష్ రెడ్డి,మద్దిలేటి నాయుడు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఎన్‌టీఏ వారు విడుదల చేసిన జేఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో మరోసారి కర్నూలు నారాయణ ప్రభంజనం సృష్టించింది. కర్నూలు నారాయణ కళాశాల నుండి వివిధ క్యాటగిరిలో కె.జీవన్ కుమార్ 143 ర్యాంకు, పి.జశ్వంత్ నాయక్ 174 ర్యాంకు, టి.మిథున్ సాయి కుమార్ 1221 ర్యాంకు, ఎ.మణిదీప్ 1817 ర్యాంకు, ఎస్.సాయి మానస్ గౌడ్ 2893 ర్యాంకు, చరణ్ కుమార్ 3433 ర్యాంకు, వై.సాహితి 3364 ర్యాం కులు వచ్చాయి. 500 లోపు ఇద్దరు, 2 వేలలోపు నలుగురు, 5 వేల లోపు 9 మందికి ర్యాంకులు వచ్చా యి. ఇలా చాలా ర్యాంకులను కైవసం చేసుకొ నడంలో నారాయణ విద్యాసంస్థలు మరోసారి విజయ కేతనాన్ని చాటారు. అల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో కె.జీవన్ కుమార్ 889 ర్యాంకు, టి.మిథున్ సాయి కుమార్ 6015 ర్యాంకు, సాయి శ్రుతి 6124 ర్యాంకు, కె.సాయి భాస్కర్ 9298, ఎన్ హర్షిత 12007 ర్యాంకు, ఎస్.సాయి మానస్ గౌడ్ 12176 ర్యాంకు, చరణ్ కుమార్ 13982 ర్యాంకు, శివ ధనుష్ 15051 ర్యాంకు, పి.జశ్వంత్ నాయక్ 19411 ర్యాంకు, వై.సాహితి 23517 ర్యాంకు, అంత జోన్స్ 25965 ర్యాంకు, ముస్తఖిమ్ 27197 ర్యాంకు, అల్ ఇండియా ర్యాంకులు వచ్చాయి. ఓపెన్ కేటగిరిలో 5 వేల లోపు ఒక్కరు, 10 వేలలోపు 4 మంది, 20 వేల లోపు 9 మంది, 25 వేలలోపు 10 మందికి వచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డీజీఎం టి.గోవర్ధన్ రెడ్డి, దీని వేణు గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు విజయ మోహన్, వెంకట రాముడు, అధ్యాపకులు పాల్గొన్నారు

వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత టేకూరు నాగేశ్వరరావు

విశాలాంధ్ర - పాములపాడు : సమాజ సేవకుడు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు అయినా వేంపెంట గ్రామానికి చెందిన టేకూరు నాగేశ్వరరావు కార్యకర్తలతో సోమవారం పాములపాడులోని రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో - ఎన్.చంద్రశేఖర్, ఎస్సై కే.సురేష్ బాబు, ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఈవి.నాగలక్ష్మిదేవి,ఆర్ఐ డి.ఖాజాబిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడితూ మన మండ లంలోని వేంపెంట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు టి.కృష్ణుడు,గ్రామ మాజీ సర్పంచ్ టీ.రామసుబ్బమ్మల కుమారుడు టేకూరి నాగేశ్వరరావు సింగపూర్ లో ఉండి తెలుగు సమాజ సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ సమాజ సేవకు గుర్తింపుగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు పొంది తన సొంత గ్రామమైన వేంపెంట, మండలంలోని పేదలకు ఉచిత హెల్త్ క్యాంపులు, ఆర్థిక సహాయము, బట్టల పంపిణీ, పేదలకు అన్నదానము, ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు నేనున్నానని భరోసా ఇస్తూ దహన సంస్కారాలకు ఆర్థిక సహకారం చేయడం, ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి చేదోడు వాదోడుగా ఉండడం, కోరిక ఉండి దైవదర్శనాలకు వెళ్లలేని వేల మందిని వాహనాలలో అన్ని ఖర్చులు పెట్టి తీసుకెళ్లి, దర్శనాలు చేయించి మళ్లీ సొంత ప్రాంతాలకు చేర్చడం వంటి అనేక సమాజ సేవా కార్యక్రమాలు సింగపూర్ దేశం వరకు విస్తరించి తెలుగువారి అభ్యున్నతికి విశేష కృషి చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. చాలామంది ధనవంతులు ఉన్నా కూడా సహాయం చేసే సేవా గుణం ఉండదన్నారు. ఆయన మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల తెలుగువారి కోసం దేశ విదేశాలలో కుల మతాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా సమాజ సేవలను గుర్తించి సింగపూర్ తెలుగు సమాజం సంఘానికి ఉపాధ్యక్షుడిగా నియమించడం, ఆయన మానవ హక్కుల కోసం కృషిచేస్తున్నందుగాను ప్రపంచ దేశాలు, గౌరవ డాక్టరేట్‌ను, వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డును, ఇంకా దేశ, విదేశాలలో చాలా పురస్కారాలు రావడం జరిగిందన్నారు. ఈ విధంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మల్లికార్జున, కార్యకర్తలు బోనవల్లె వినయ్ కుమార్, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాతిదూళం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠలు సందర్భంగా రాతిదూళం పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీలను టిడిపి నాయకులు కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన 4జతల వృషభాలు ఈ పోటీలలో పాల్గొన్నాయన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.60 వేలు, రెండవ బహుమతి రూ.45వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు,నాల్గవ బహుమతి రూ.20 వేలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పావన లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో సోమవారం శ్రీ పావన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వెల్లాలశేషయ్య శర్మ ఆధ్వర్యంలో కొలనుభారతి ఆశ్రమ పీఠాధిపతి ఆశీస్సులతో ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, తాలూకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలతో పాటు స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, పత్తి తులసిశ్వర్ రెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో విజేతగా నిలిచిన శ్రీ చైతన్య విద్యాసంస్థలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో కర్నూలు శ్రీ చైతన్య విద్యార్థులు ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు. వివిధ కేటగిరీలలో ఎస్.మేఘన ఆలిండియా స్థాయిలో 964వ ర్యాంకు, ఆర్.ఉపేంద్ర రెడ్డి 1841వ ర్యాంకు, పి.అభిషేక్ నాయక్ 2048వ ర్యాంక్, జి.దీప్తి 2882వ ర్యాంక్, డి.జోయల్ అభినయ్ 4176 వ ర్యాంక్, ఎమ్.జీవన్ కుమార్ 5714 వ ర్యాంక్, సి.సాయి ఐశ్వర్య 6397 వ ర్యాంక్, కె.శ్రీలక్ష్మి 8294 వ ర్యాంక్, పి.వెంకట విశాల్ 9741 వ ర్యాంక్, సి. నొవినేష్ నాథ్ 10069 వ ర్యాంక్, కె. మోక్షిత్ సాయి 10343 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు దేశంలోని ఇంజనీరింగ్‌లో ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి లాంటి విద్యాసంస్థలలో ఎంపిక కాగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కళాశాలలో జరిగిన అభినందన సభలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య కళాశాలల ఏజీఎం మురళీకృష్ణ, డీన్ సరళ, డీన్ బాలాజీ అభినందించారు.

చనుగొండ్ల వాల్మీకి నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- గూడూరు: మండలంలోని చను గొండ్ల గ్రామ శ్రీ వాల్మీకి నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వాల్మీకి దేవాల యంలో వాల్మీకి పెద్దలు నూతన కమిటీని ఏర్పాటు చేసారు. వాల్మీకి సంఘం అధ్యక్షులుగా సీతమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఆర్ఎంపీ డాక్టర్ వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఆటో రంగనాయుడు, కోశాధికారిగా డ్రైవర్ రామకృష్ణ, సహాయ కార్యదర్శి పెద్ద రంగన్న, ఆర్గనైజర్ నాగరాజును ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులకు గ్రామ వాల్మీకి పెద్దలు శాలువా కప్పి పూల మాలతో సత్కరించారు.

రాయలసీమ యూనివర్సిటీలో కొత్త కోర్సులు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: 2025 - 26 వచ్చే విద్యాసంవత్సరంనుండి రాయలసీమ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ ఫుడ్ కండ్ న్యూట్రిషన్, నాలుగేళ్ల బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య వి.వెంకట బసవరావు తెలిపారు. వర్సిటీలోని వీసీ కాన్ఫరెన్సుహాలులో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వర్సిటీ అభివృద్ధికి చేపడుతున్న వివిధ చర్యలను వివరించారు. ఈదిశగా వర్సిటీ చేపడుతున్న చర్యలకు తగిన ప్రచారం కల్పించి సహకరించాల్సిందిగా మీడియాకు ఆయన విజ్ఞప్తిచేశారు. వర్సిటీలో అందుబాటులో ఉన్న వనరులు, సౌకర్యాలు మొదలైన విషయాలకు పత్రికల్లో తగిన ప్రాధాన్యత కల్పించడం ద్వారా వర్సిటీ పురోగతికి సహకరించాల్సిందిగా మీడియా ప్రతినిధులకు ఆయన సూచించారు. క్వాంటమ్ టెక్నాలజీ, పునరుత్పాదక శక్తి వనరుల, డ్రోన్ టెక్నాలజీలకు సంబంధించి క్యాంపస్ విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించనున్నామన్నారు. పరిశోధనలను ప్రోత్సహించడంలో భాగంగా సెమినార్లు, కాన్ఫరెన్సులతోపాటు విద్యార్థులు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వణకు ప్రతి డిపార్టుమెంటుకు రూ.50 వేల నిధులు మంజూరు చేస్తామన్నారు. పరిశోధనా పత్రాల ప్రచురణకు, జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనే అధ్యాపకులకు తగిన సహాయంచేసే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. వివిధ పి.జి కోర్సులతోపాటు, ఇంజనీరింగ్ కాలేజీలో అధ్యాపకుల కొరతను అధిగమించడానికి తాత్కాలిక అధ్యాపకులను నియమించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ కాలేజీకి మరో 10, 15 రోజుల్లో ప్రిన్సిపాల్ డిప్యుటేషన్‌పై నియమిస్తామన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్, ఏ1 విభాగాల్లో 2 కోట్ల రూపాయలతో ఆధునాతన ల్యాబు నెలకొల్పుతున్నామన్నారు. రూ.90 లక్షల నిధులతో ఈసీఈల్యాబును ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. మిగిలిన విభాగాల్లోకూడా ల్యాబులను పటిష్టపరిచేవిధంగా ప్రయత్నిస్తున్నామన్నారు. వర్సిటీ పరీక్షల విభాగాన్ని సంస్కరించడంలో భాగంగా పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రచురణ, సర్టిఫికెట్లజారీనికూడా సరళతరంచేసే చర్యలు చేపడుతున్నామన్నారు. తొలి విడతగా వచ్చే పీజీ సెమిస్టర్ పరీక్షలనుండి ఆన్లైన్ వాల్యుయేషన్ విధానాన్ని ప్రవేశ పెడుతున్నామన్నారు. తద్వారా రెడు వాల్యుయేషన్లను సకాలంలో పూర్తిచేసే అవకాశం ఉంటుందన్నారు. సర్టిఫికెట్లకోసం విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తమదృష్టికి వచ్చాయని దాన్ని నివారించడానికి ఇకపై సర్టిఫికెట్లకోసం దరఖాస్తుచేసే విద్యార్థులు స్టాంప్ సెల్ఫ్ అడ్రస్ట్ ఎన్వలప్ జతచేస్తే నిర్ణీత గడువులోగా వారి చిరునామాకు సర్టిఫికెట్లను పంపే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రశ్నపత్రాలను ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి తీసుకువచ్చే ఎలక్ట్రానిక్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎగ్జామినేషన్ పేపర్ విధానాన్ని త్వరలోనే అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నమన్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభంకానున్న నేపథ్యంలో డిగ్రీకాలేజీల అఫిలియేషన్లు ఉన్నతవిద్యామండలి ఆదేశానుసారం పారదర్శకంగా చేపడతామన్నారు. కాలేజీల స్థితిగతుల్ని నిరంతరం పర్యవేక్షించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. వర్సిటీ సెంట్రల్ లైబ్రరీలోను, హాస్టళ్లలోను వసతుల మెరుగుదలకు చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. క్యాంపస్లో వైఫై సౌకర్యాన్ని విస్తరించడంతోపాటు సిసి కెమెరాల నిఘాను పటిష్టంచేస్తామన్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) తోపాటు, వివిధ క్రీడాంశాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. అదే సమయంలో వర్సిటీలో సమయపాలన, క్రమశిక్షణలకు పెద్దపీట వేయనున్నామన్నారు. ఉద్యోగులకు త్వరలోనే బయోమెట్రిక్ లేదా ఎఫ్ఆర్ఎస్ హాజరును తీసుకువస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాతలతోపాటు పూర్వవిద్యార్థుల సహకారంతో వర్సిటీని ప్రగతిపథంలో నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈదిశగా చేపడుతున్న చర్యలకు సహకరించాల్సిందిగా మీడియాకు ఆయన విజ్ఞప్తి చేశారు. వర్సిటీకి సంబంధించిన సమస్యలను తమదృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగినవిధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎస్.టి.కె. నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు, వర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి.కృష్ణారెడ్డి, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అండ్ సీడీసీ డీన్ ఆచార్య పి.వి. సుందరానంద్, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్. భరత్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.